

రెస్టారెంట్లపై ఆకస్మిక దాడులు 3




బుధవారం। 11। జూన్। 2025 పేజీలు 5

# ఇంకుడు గుంతలు తప్పనిసరి



ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జూన్ 10 పెద్ద కొడపగల్ మండల కేంద్రం పరిధిలోని నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ నమూనా ఇల్లును సీఈఓ చేందర్ నాయక్ పరిశీలించారు. అనంతర ఆయన మాట్లాడుతూ, వర్షపు నీరు వృధా కాకుండా ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసిపట్టి రేపటి తరానికి నీటి ఇబ్బందులు తలెత్త కుండా భూగర్భ జలాలు పెరగడానికి ఇంకుడు గుంతలు చాలా ముఖ్యమని లోకల్ బాడీ అదనపు జిల్లా కలెక్టర్, సీఈఓ చందర్ నాయక్ అన్నారు.మండల కేంద్రంలోని మండలపరిషత్ కార్యాలయాన్ని సందర్శించి అధికారులతో సమావేశం నిర్వహించారు. మోటారు బావులు,రూఫ్ ఇంకుడు గుంతలు,ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఇంకుడు గుంతలు,ఇందిరమ్మ ఇళ్ల పెద్దలకు నిర్మాణాల వద్ద తప్పకుండా ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మీకాంత్ రెడ్డి,ఏపీఓ సుదర్శన్,, తదితరులు ఉన్నారు.



## పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గడ్డం చంద్ర శేఖర్ రెడ్డి

5



## 12న విద్యాసంస్థల పునః ప్రారంభం

### కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 10.మంగళవారం జిల్లా కలెక్టర్ దోమకొండ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల, వసతి గృహం, భోజనశాల,నివాసం, స్టోర్ రూం, మరుగుదొడ్లను పరిశీలించారు. విద్యాలయ ఆవరణలో మొక్క నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి సెలవులలో విద్యార్థులు లేకపోవడం మూలంగా ఉపయోగించకపోవడంతో తరగతి గదులు, వసతి గదులు, భోజనశాల, మరుగుదొడ్లు, విద్యాలయం ఆవరణ కొంచెం దుమ్ము, ధూళి, చెత్తతో ఉంటాయని సిబ్బందితో మొత్తం క్లీన్ చేయించాలని, విద్యాలయం ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి మొక్కలు నాటాలని, వాటర్ ట్యాంకులను పరిశుభ్రంగా కడిగించి ఎక్కడ లీక్ లేకుండా పైపుల ద్వారా అన్ని అవసరాలకు ఉపయోగపడేలా సిద్ధం చేయాలని, డార్మెటరీ పైన డోమ్ పైకప్పు గాలితో దెబ్బతిన్నందున సరి చేసి వర్షం నీరు దార్మట్ లో పడకుండా చూడాలని, విద్యార్థుల ఆహారం కోసం ఉపయోగించే సరుకులను నాణ్యమైన వాటిని వాడాలని కళాశాల ప్రిన్సిపాల్ చైతన్య ను ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జూన్ 12 న విద్యాసంస్థల పునః ప్రారంభం ఏర్పాటు చేయాలని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల జోనల్ ఆఫీసర్ పూర్ణచంద్రరావును ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జ్యోతి, డీఎస్సీడివో వెంకటేష్ ఎంపీడీవో ప్రవీణ్, గురుకుల విద్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పీసీసీ ప్రధాన కార్యదర్శిగా గిరిజా షెట్కార్

5





## విద్యార్థులకు నాణ్యతమైన భోజనాన్ని అందించాలి

**నిజాంసాగర్ జూన్ 10 ప్రజా జ్యోతి** నిజాం సార్ మండలంలోని అచ్చంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ పరిధిలో మంగళవారం భోజన కార్మికులకు ఒక్కరోజు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని ఆయన సూచించారు. అదేవిధంగా పాఠశాలల సెలవుల అనంతరం పాఠశాలలు ప్రారంభం కానున్న సందర్భంగా మధ్యాహ్న కార్మికులు వంట గదులను శుభ్రపరచుకోవాలని, అదేవిధంగా వంట పాత్రలను కూడా శు భ్రపరచుకోవాలని, ప్రభుత్వం మార్గదర్శకాలకు అనుగుణంగా మధ్యాహ్న భోజన కార్మికులు భోజనాలు తయారు చేయాలని భోజనంలో వినియోగించే వంట సామాగ్రిని ఆగ్ మార్కులు కలిగిన వస్తువులను మాత్రమే వాడాలని సూచించారు. నాసిరకమైన వస్తువులు కాకుండా ప్యాక్ చేయబడినటువంటి గుర్తింపు పొందిన ట్రేడ్ మార్కుల నుండి వస్తువును కొనుగోలు చేయాలని, వాటిని కూడా పరిశీలించిన తర్వాతే వంటకు ఉపయోగించాలని ఆయన అన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ.. నూతన విద్యా సంవత్సరానికి గాను విద్యార్థుల యొక్క ప్రమోషన్ ఆక్టివిటీని త్వరగా తిన పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా వచ్చే విద్యా సంవత్సరంలో చేపట్టబోయే కార్యక్రమాలను వివరించారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరే విధంగా ఉపాధ్యాయుల కృషి చేయాలని ఆయన సూచించారు. పాఠశాల మొదటి రోజున విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు పంపిణీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎం వరలక్ష్మి, బి శ్రీధర్ కుమార్, కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు మధ్యాహ్న భోజనం ఏజెన్సీలు, తదితరులు పాల్గొన్నారు.



## రుచికరమైన భోజనాన్ని అందించాలి

**నాగిరెడ్డిపేట్,జూన్10(ప్రజాజ్యోతి):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల గోపాల్‌పేట్ కాంప్లెక్స్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల తాండూర్ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మధ్యాహ్న భోజన కార్మికులకు మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.జూన్ 12న నూతన విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలని,వంటగది నిర్వహణ,అందులో నిల్వ ఉంచే పదార్థాలు పరిశుభ్రంగా ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థులకు అందించే రుచికరమైన పోషకాహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రభాకర్ చారీ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌ను వేధించేందుకే నోటీసులు

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జీవన్ రెడ్డి**



**నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి, జూన్ 10 :** చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రం సాధించిన ఉద్యమ యోధుడు కేసీఆర్ కు ఇన్ని వేధింపులా? అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి మండిపడ్డారు. రాజకీయంగా కేసీఆర్ ను ఎదుర్కొనే దమ్ము లేకనే ఎలాంటి లోపాలు లేని కాళేశ్వరం ప్రాజెక్టు పై విషం కక్కుతూ ఆయనకు నోటీసులు జారీ చేయడం కాంగ్రెస్ కుట్రలో భాగమేనని మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మంగళ వారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. కేసీఆర్ ను విచారణకు పిలవడాన్ని తెలంగాణ ప్రజలు బ్లాక్ డేగా పరిగణిస్తున్నారని జీవన్ రెడ్డి తెలిపారు. ఉద్యమ నేత, అభివృద్ధి, సంక్షేమ ప్రధాత కేసీఆర్ తో పెట్టుకున్నోళ్ళు ఎవరైనా మట్టి కొట్టుకుపోతరని ఆయన హెచ్చరించారు. గద్దెనెక్కిన తొలిరోజు నుంచే కక్ష సాధిపుల పర్వానికి తెరలేపిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రజాకోర్టులో శిక్ష తప్పదన్నారు. తనవి బీజేపీ, టీడీపీ మూలాలని రేవంతే స్వయంగా చెప్పుకున్నారని ఆయన గుర్తు చేశారు. ఈడీ కేసులో రేవంత్ కు మోడీ రక్షణ అని, కాళేశ్వరాన్ని విఫల ప్రాజెక్టును చేసి బాబుకు గురుదక్షిణగా ఇస్తున్నారని, కాంగ్రెస్ అధిష్టానానికి తన అసలు రంగు తెలియడంతో పదవి కాపాడుకునేందుకు రాహుల్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. హామీలను అమలు చేయలేక చేతులెత్తేసిన కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న డైవర్షన్ పోలిటిక్స్ తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవాన్ని దెబ్బ తీస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రేవంత్ కుటిలత్వంపై తెలంగాణ ప్రజల్లో ఆగ్రహ జ్వాలాలు వ్యక్తమవుతున్నా యని ఆయన చెప్పారు. కేసులకు, విచారణలకు 3 మని, హామీల అమలుకు చివరి వరకు ప్రజల పక్షాన తామని స్పష్టం చేశారు.



## ఈదురు గాలులు బీభత్సంపై సీపీ పర్యవేక్షణ

**నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి, జూన్ 10 :** నిజామాబాద్ ఆర్మూర్ బోధన్ డివిజన్ పరిధిలోని సోమవారం రాత్రి విసిన భారీ ఈదురు గాలులతో ఏర్పడిన భీభత్సంపై సీపీ సాయి చైతన్య అర్ధరాత్రి పర్యవేక్షణ చేసారు. ఎన్నో భారీ చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకు వరగడంతో ప్రయాణికులకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా చూడాలని, జేసిబి ల సహాయం తో చెట్లను తొలగించాలని సూచించారు. సంబంధిత సిబ్బందికి నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య తెలిపారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాలలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ గారు స్వయంగా పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఇలాంటి ఆపత్కాల పరిస్థితులలో ప్రజలు వెంటనే పోలీస్ లకు సమాచారం అందిస్తే అవసరం అయిన సహాయం అందిస్తాము అని , ప్రజల భద్రత సౌకర్యం కోసం పోలీసులు ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నారని తెలియజేసారు.

## విద్యార్థులు ప్రగతిశీల భావాలు పెంపొందించుకోవాలి

**శిక్షణ తరగతులలో వక్తలు**

**నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి, జూన్ 10 :** పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కోటగల్లి ఎన్.ఆర్. భవన్ ఆఫీసులో జీవ పరిణామం అనే అంశంపై తరగతులు నిర్వహించారు. డాక్టర్ కర్క గణేష్ అధ్యక్షత వహించగా, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు నర్రా రామారావు తరగతులు బోధించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు నర్ర రామారావు మాట్లాడుతూ, రాజకీయ అంశాలతో పాటు చరిత్ర, సైన్సు విషయాలను కూడా నేర్చుకోనే దృక్పథాన్ని కలిగిన వాళ్లు ప్రగతిశీల విద్యార్థులని అన్నారు. మనువాద శక్తులు మత విద్వేషాలు రెచ్చగొడుతూ ప్రజల్ని మతం పేరుతో విడదీస్తూ, పీడిస్తున్న ప్రస్తుత తరుణంలో, ప్రజల్ని అప్రమత్తం చేయడంలో ప్రగతిశీల శక్తులు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. అందుకోసం తరగతులు నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. సైన్సు పట్ల, చరిత్ర పట్ల సమకాలీన రాజకీయాల పట్ల ప్రజల్ని చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సి.ఎల్.సి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆల్గోట్ రవీందర్, సిపిఐ (ఎంఎల్)మాస్ లైన్ జిల్లా నాయకులు మురళి, మాస్ లైన్ డివిజన్ నాయకులు నారాయణ,మోహన్ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సంధ్యారాణి, పి.డి.ఎస్.యు. నాయకులు నసిర్,నాగేష్, సృజన్, సంతోష్,సునీల్, సాయి,కార్తీక్,అరవింద్, వైష్ణవి,లిఖిత, అక్షయ విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు పిల్లలకు క్రీడలను ప్రోత్సహించండి

**పోలీస్ కమీషనర్ వెల్లడి**

**నిజామాబాద్ స్పోర్ట్స్, ప్రజాజ్యోతి, జూన్ 10 :** 6వ జూనియర్ అండర్ 17 బాక్సింగ్ పోటీలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ప్రారంభించారు. క్రీడలు మంగళవారం సాయంత్రం జిల్లా పాత కలెక్టరేట్ గ్రౌండ్ లో కొనసాగుతున్నాయి. ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల్లో ప్రోత్సహించాలని క్రీడల వల్ల మానసిక ఉల్లాసం, స్నేహభావం , నలుగురిలో ఎలా మెలగాలో క్రీడలు నేర్పుతాయని అన్నారు. స్వతహాగా నేను బాక్సింగ్ క్రీడాకారుడుని నా కాలేజ్ చదివేటప్పుడు మూడు సంవత్సరాలు బాక్సింగ్ లో తర్ఫీదు తీసుకున్నానని తెలియజేశారు. నా యూపీఎస్సీ ఇంటర్వ్యూలో బాక్సింగ్ కు సంబంధించిన ప్రశ్నలు నాకు ఎంతో సహాయం చేశాయని గుర్తు చేసుకున్నారు. బాక్సింగ్ కోచ్ శంషాముద్దీన్ ను అంతర్జాతీయ క్రీడాకారుడు అర్జున అవార్డు గ్రహీత ఉషాముద్దీన్ ను శాలువా పుష్పగుచ్ఛాలతో సత్కరించారు.అనంతరం బాక్సింగ్ క్రీడలను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. కార్యక్రమంలో టీఎస్జీఎస్ ప్రెసిడెంట్ సుమన్ శేఖర్ కార్యదర్శి, అర్జున అవార్డ్ విన్నర్ హుస్సాముద్దీన్... జిల్లా బాక్సింగ్ కోచ్ శంశం వుద్దిన్... జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి బొబ్బిలి నరసయ్య రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.







## పనులలో వేగం పెంచాలి

**-జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్**

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 10.** జిల్లా కలెక్టర్ మంగళవారం కామారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం సమీపంలో నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరా మహిళ శక్తి భావన నిర్మాణం పనులు జిల్లాలో జరగాల్సి ఉందని అన్నారు. మేస్త్రీలను ఇతర కార్మికులను అధికంగా నియమించుకొని పనుల్లో వేగం పెంచి నవంబర్ లోగా పూర్తిస్థాయిలో నిర్మాణం పనులు జరిపించాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డిఈ స్వామి దాస్, ఏఈ సంజయ్ ని ఆదేశించారు.



## కస్తూర్బా పాఠశాల తనిఖీ

**నాగిరెడ్డిపేట్,జూన్10(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను మండల ప్రత్యేక అధికారి సురేందర్ మంగళవారం సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన పాఠశాలలు పునః ప్రారంభమైతున్న నేపథ్యంలో పాఠశాలలోని అన్ని రకాలుగా వసతుల ఏర్పాట్లను పరిశీలించారు. అదేవిధంగా పాఠశాలలో ప్రారంభమయ్యే లోపు విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలను కల్పించుటకు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు.అనంతరం రాఘవపల్లి గ్రామాపంచాయతీని సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను సకాలంలో పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి జానకి తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ల తనిఖీ

**బీబీపేట మండల్ ప్రజా జ్యోతి జూన్ 10**

బిబిపేట మండల కేంద్రంలో మండల ప్రత్యేక అధికారి ఎం శ్రీనివాస్ కేజీబీవీ, జ్యోతిరాజ్ పూలే బాయ్స్,, ఎస్సీ హాస్టల్ విజిట్ చేయడం జరిగింది తేదీ 12 6 2025 నుండి స్కూలు ప్రారంభమైతున్నందున ప్రారంభానికి అన్ని రకాలుగా వసతులు ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది అన్ని రకాల టాయిలెట్స్ కిచెను డార్మెంటరీ క్లీన్ చేసుకొని రెడీగా ఉంచాల్సింది ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఏం శ్రీనివాస్ మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్ ఏ పిఓ అబ్బ గౌడ్ ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది ఇన్స్పెక్షన్ చేసి నివేదికలు కలెక్టర్ కు పంపించడం జరుగుతుంది.



# డిపిఓ కు చేరిన దోమకొండ జాగ పంచాయతీ

**పూర్తిస్థాయి విచారణ జరిపి వివాదంపై నిర్ణయం తీసుకుంటాం**

**కామారెడ్డి డిపిఓ**



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 10.** లక్షలాది రూపాయల విలువ చేసే దోమకొండ గ్రామపంచాయతీ కి జగా పంచాయతీ కామారెడ్డి జిల్లా పంచాయతీ అధికారి వద్దకు చేరింది. పాత తాలూకా కేంద్రమైన దోమకొండ లోని మహంకాళి టెంపుల్ ముందు సుమారు 1200 గజాల స్థలం గత మూడేళ్లుగా వివాదం కొనసాగుతుంది. జాగా అత్యంత ఖరీదైనది కావడంతో ఇరువర్గాలు తమదంటే తమదని పోరాడుతున్నారు. దోమకొండ మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, రిటైర్డ్ ఎంపీడీవో పన్యాల ప్రతాపరెడ్డి ల మధ్య ఖరీదైన జాగా పంచాయతీ కొనసాగుతుంది. తప్పుడు పత్రాలతో 1151 గజాల స్థలం రిటైర్డ్ ఎంపీడీవో ప్రతాపరెడ్డి తన కొడుకు రవీందర్ రెడ్డి పేరిట రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని ప్రజావాణిలో మాజీ జడ్పిటిసి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కు ఫిర్యాదు చేశారు.

కామారెడ్డి కలెక్టర్ ఆదేశాల మేరకు డిపిఓ మురళి విచారణ జరుపుతున్నారు. మంగళవారం నాడు ఇరువర్గాలు కలెక్టర్ కార్యాలయంలోని డిపిఓ ఛాంబర్ లో వాదనలు వినిపించారు. మహంకాళి ఆలయం ముందు గల స్థలం బోగస్ ఒనర్షిప్, తప్పుడు పత్రాలతో ప్రతాపరెడ్డి రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని కలెక్టర్ కు జెడ్పిటిసి ఫిర్యాదు చేశారు. గ్రామపంచాయతీ ఆమోదం లేని కొలతలతో డాక్యుమెంట్ ఉందని కోర్టులో ఉన్న కేసు తప్పుడు పత్రాలతో ప్రతాప్ రెడ్డి అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నాడని తిరుమల గౌడ్ ఆరోపించారు. తన వాదనలను డిపిఓ కు తిరుమల గౌడ్ వివరించారు. దోమకొండ లోని 8బి37/%ూ% నంబర్ స్థలంలో గత మే మాసంలో నిర్మాణానికి ఎలాంటి అనుమతి కోరలేదని ప్రతాపరెడ్డి అధికారులను తప్పుదోవపట్టిస్తున్నాడన్నారు. తప్పుడు పత్రాలతో డాక్యుమెంట్ చేసుకున్న 1151 గజాల స్థలాన్ని, డాక్యుమెంట్ ను రద్దు పరచాలని జెడ్పిటిసి తిరుమల గౌడ్ అధికారులను కోరారు. బోగస్ ఒనర్షిప్, లింకు లేని డాక్యుమెంట్ ను రద్దుపరిచి తన స్థలం తనకు అప్పగించాలని తిరుమల గౌడ్ పంచాయతి అధికారులను కోరారు. ఆ స్థలం తనదేనని నిర్మాణానికి అనుమతి ఇప్పించాలని రిటైర్డ్ ఎంపీడీవో ప్రతాప్ రెడ్డి కోరారు.

**విచారణ జరుపుతాం**

దోమకొండ జాగ పంచాయతీ పై జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు ఇరు వర్గాల వాదనలు విన్నానని, పత్రాలను పూర్తిగా పరిశీలించి పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిర్ణయం తీసుకుంటామని కామారెడ్డి జిల్లా పంచాయతీ అధికారి మురళి విలేకరులతో చెప్పారు.

# జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని తేవాలి

**సాక్షి జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావును తక్షణమే విడుదల చేయాలి**

**జర్నలిస్టులపై దాడులు పునరావృతం కాకుండా చూడాలి**

**టిడబ్ల్యూజేఎఫ్ కామారెడ్డి జిల్లా నాయకులు**



**కామారెడ్డి , జూన్ 11 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాక్షి సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అరెస్టు చేయడాన్ని కామారెడ్డి టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు ఖండించారు. మంగళవారం టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా జయింట్ కలెక్టర్ ( రెవెన్యూ ) విక్టర్ , జిల్లా అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాక్షి ఛానల్ జర్నలిస్టుగా పనిచేస్తున్న శ్రీనివాసరావుని అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, శ్రీనివాసరావుని బేషరతుగా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాలలో, దేశంలో ఎక్కడైనా జర్నలిస్టులపై దాడులు విపరీతంగా పెరిగాయని ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ఉండాలంటే జర్నలిస్టులకు రక్షణ చట్టం తేవాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను కోరారు. జర్నలిస్టుల రక్షణకు ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు కఠినమైన చట్టాలను తయారుచేసి వాటిని అమలు చేసే విధంగా పోలీస్, రెవెన్యూ శాఖలను ఆదేశించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ మెంబర్ కృష్ణమాచారి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు కృష్ణమూర్తి, డాకూరి మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కరుణాకర్, కోశాధికారి రాములు, ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ కే దశరథ్, ఉపాధ్యక్షులు జమాల్పూర్ లక్ష్మణ్, జె. తిరుపతిరెడ్డి, బీసు రాకేష్, సంయుక్త కార్యదర్శి సుంకరి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# రెస్టారెంట్లపై ఆకస్మిక దాడులు



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 10.** మంగళవారం నాడు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ ఉన్నతాధికారులు మరియు డైరెక్టర్ ఐపిఎం డాక్టర్ సి శివలీల ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ పి.రోహిత్ రెడ్డి , ఎస్. శ్రీషిక ,పి.స్వాతి, ఎన్. జగన్నాథ్ లతో కూడిన బృందం సదాశివ నగర్ మండలంలోని పోసానిపేట గ్రామంలో గల వైష్ణవి ఫ్లోర్ మిల్ ను ఆకస్మికంగా తనిఖీ చేయగా పూర్తిగా అపరిశుభ్ర వాతావరణంలో శనగ పిండిని, రాగి మరియు జొన్నపిండి ప్రాసెస్ చేయడం,కిటికీలకు మెష్ లేకపోవడం తయారు చేసినటువంటి పిండి బస్తాల పై ఈగలు ఉండటం,గోడలు మరియు పై కప్పు పై బూజుతో కూడిన దుమ్ము ధూళీలు ఉండడం,పెస్ట్ కంట్రోల్ పాటించకపోవడం, తగిన రికార్డ్స్ మెయింటైన్ చేయకపోవడంతో నోటీసులు జారీ చేయడం జరిగింది. అలాగే సుమారు 28 లక్షల ఐదువేల రూపాయల విలువ కలిగిన 42,500 కిలోల లేబుల్ మరియు ఇతర ప్యాకింగ్ వివరాలు లేకుండా అనుమానాస్పదంగా ఉన్న శనగపప్పును సీజ్ చేయడం జరిగింది, మరియు అనుమానిత శాంపిల్స్ సేకరించి పరీక్ష నిమిత్తం హైదరాబాద్లో గల ల్యాబ్ కి పంపడం జరిగింది. మరియు ఎఫ్ ఎస్ ఎస్ ఎస్ ఏ చట్టం 2006 ఉల్లంఘించినందుకు గాను వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ టాస్క్ ఫోర్స్ అధికారుల బృందం నోటీసులు జారీ చేయడం జరిగింది.అదేవిధంగా కామారెడ్డి మండలంలో గల ఎన్ హెచ్ 44 మరియు ఎన్ హెచ్ 7 రోడ్డుపై గల పర్ణిక ప్యాలెస్ మరియు వైష్ణవి ఇంటర్నేషనల్ హోటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేయగా

వెజ్ అండ్ నాన్ వెజ్, ఉడికినవి మరియు పచ్చివి అన్నీ ఒకే రిఫ్రిజిరేటర్లలో కలిపి ఉంచడం, అపరిశుభ్రంగా ఉన్నటువంటి రిఫ్రిజిరేటర్లలో నిలువ చేసిన దుర్వాసనతో కూడిన మాంసపు ఉత్పత్తులను భారీ మొత్తంలో గుర్తించడం, అలాగే మరియు ఎగ్జాస్టర్ ఫాన్స్ పై నూనెతో కూడినటువంటి నూనె మరియు దుమ్ము ధూళితో పేరుకుపోవడం, ఫుడ్ హ్యాండ్లర్స్ హెయిర్ క్యాప్ మరియు హ్యాండ్ గ్లోవ్స్ ధరించకపోవడమ్,అపరిశుభ్ర ప్రాంతంలో మూతలు తీసిన దుమ్ము ధూళి ఈగలతో కూడిన వండిన ఆహార పదార్థాలను మరియు అధికంగా పలుమార్లు వేడి చేసిన వంట నూనెను ఆహార పదార్థాలలో వాడుతుండడం గుర్తించడం జరిగింది. పర్ణిక ప్యాలెస్ హోటల్ లో గల స్టోర్ రూమ్ నందు సుమారు 45 వేల రూపాయల నిల్వ ఉంచిన మాంసం, కాలం చెల్లిన ముడి సరుకులు, ఎగ్ ఫ్రైడ్ అయినటువంటి తేనె, ఫ్రూట్ పుల్ప్ మరియు పురుగులతో కూడినటువంటి బియ్యం,మిల్ మేకర్, ధనియా పొడి, మరియు ఇతర పదార్థాలను ప్రజల ఆరోగ్య నిమిత్తం హోటల్ యాజమాన్యాన్ని ఫుడ్ సేఫ్టీ టాస్కోర్స్ హెడ్ వి.జ్యోతిర్మయి హెచ్చరించి అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగింది, మరియు ఎఫ్ఎస్ఎస్ 2006 చట్టం ఉల్లంఘించినందుకుగాను వారికి నోటీసులు జారీ చేశారు. అదేవిధంగా, ఎన్ హెచ్ 7 రోడ్ లో గల వైష్ణవి ఇంటర్నేషనల్ బార్ అండ్ రెస్టారెంట్ హోటల్లో సుమారు 17వేల రూపాయల విలువగల 40 కిలోల నిల్వ ఉంచిన దుర్వాసనతో కూడినటువంటి మాంసము, 10 కిలోల గోధుమపిండి మరియు పది కిలోల ప్రాన్స్ ను, ప్రజల ఆరోగ్యం నిమిత్తం అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగింది మరియు యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికారులు వారికి నోటీసులు జారీ చేయడం జరిగింది.నిబంధనలు పాటించని, ప్రభుత్వ అనుమతులు లేకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్న వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, అవసరమైతే సీజ్ చేస్తామని రాష్ట్ర టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వి.జ్యోతిర్మయి తేల్చిచెప్పారు. వ్యాపారులు నిబంధనలు పాటిస్తూ బాధ్యతతో వ్యవహరించాలని రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ అయిన వి. జ్యోతిర్మయి మరియు టాస్క్ ఫోర్స్ అధికారులు సూచించడం జరిగింది,అలాగే ప్రజల ఆరోగ్య రక్షణ కోసం తెలంగాణ ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.

## డీజిల్ తెస్తానని వెళ్లి అనంత లోకాలకు

**ఇరు కుటుంబాలకు తీరనిలోటు**



**బీర్కూర్ జూన్ 10 (ప్రజా జ్యోతి)** బీర్కూరు మండలం కిష్టాపూర్ శివారులో ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొన్నాయి. ప్రమాదంలో ఇబ్రేమ్ నగ్రా గంగారం (40) చించోలి, సంఘం నవీన్(18) అన్నారం ఇద్దరికి తలకు బలమైన దెబ్బ తగలడంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషాద సంఘటన తెలుసుకున్న ఇరు గ్రామాల గ్రామస్తులు శోక సంద్రంలో మునిగిపోయారు.



## పెట్రోలు బంకు కోసం స్థల పరిశీలన

**నాగిరెడ్డి పేట్,జూన్ 10(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డి పేట మండలంలోని మల్లూమ్మెద శివారులో గల ప్రభుత్వ భూమిలో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంకు ఏర్పాటు చేయుటకు అవసరమైన స్థలాన్ని బాన్సువాడ సబ్ కలెక్టర్, ఎల్లారెడ్డి ఇంచార్జి ఆర్డీవో కిరణ్మయి మంగళవారం సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ అయినా 834 లోగల ఎకరం భూమిని పరిశీలించారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న పెట్రోల్ బంకు నేపధ్యంలో స్థలాన్ని ఎంపిక చేయుటకు పరిశీలించారు.ఆమె వెంట తహశీల్దార్ శ్రీనివాసరావు,ఆర్ఐ మహమ్మద్ ఉన్నారు.



## కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిధి జూన్ 10** పెద్ద కోడపగల్ మండలములో రెవెన్యూ సదస్సులు తహసిల్దార్ దశరథ్,డిప్యూటీ తహశీల్దార్ రవికాంత్ అధ్వర్యంలో కొనసాగుతున్నాయి.పెద్ద కొడపగల్ మండలంలోని బేగంపూర్, కాటేపల్లి గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ దశరథ్, డిప్యూటీ తహశీల్దార్ రవికాంత్ మాట్లాడుతూ...రైతులు ఎలాంటి భూ సమస్యలు ఉన్న రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.ఈ రెవెన్యూ సదస్సులో సాదా బైనామాలు, పౌతి విరాసత్,అసైన్డ్ భూములపై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ శితల్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు బంగారు బాట..!

**ఎల్లారెడ్డిలో కొనసాగుతున్న బడిబాట కార్యక్రమం**



**ఎల్లారెడ్డి జూన్ 10 (ప్రజా జ్యోతి)** బడిబాట ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు చేర్పిస్తే బంగారు బాట అవుతుందని, పిల్లల భవిష్యత్తుకు ఎంతో భరోసనిస్తుందని ఉపాధ్యాయ బృందం తెలిపింది. మంగళవారం ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డి పేట్ గ్రామంలో ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి బడిబాట కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మండలంలోని అన్ని గ్రామాలలో బడిబాట కార్యక్రమం కొనసాగుతుంది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... వెనుకబడిన విద్యార్థులు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తామని నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం కోసం కృషి చేస్తామని తెలిపారు. సృజనాత్మక విద్య దారికి మా బాధతో నిర్వహిస్తామన్నారు. ఉచిత మధ్యాహ్న భోజనము పాఠ్యపుస్తకాలు యూనిఫాం సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని. మాధ్యమంలో బోధన ఇంగ్లీష్ మీడియంలో ఉంటుందని ప్రతి ఒక్క విద్యార్థి ప్రభుత బడిలోని చేర్పించాలన్నారు. పిల్లలను బడికి పంపాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని తెలిపారు. రేపటి నుంచి పాఠశాలలు పునః ప్రారంభం అవుతుందని ప్రతి ఒక్క పిల్లలను క్రమం తప్పకుండా బడికి పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హరితహారం చెట్లపై గొడ్డలి వేటు

**విద్యుత్ తీగల కింద ఉన్న అప్పటి ప్రభుత్వం నాటిన హరితహారం చెట్లను నరికిన అధికారులు**

**అధికారుల తీరుపై మండిపడుతున్న ప్రజలు**





**ఎల్లారెడ్డి జూన్ 10 (ప్రజా జ్యోతి)** నిన్నటి వరకు ఆహ్లాదన్ని పంచిన వృక్షాలు నేడు మోడుగా మారి దర్శనమిస్తున్నాయి. పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా గత ప్రభుత్వ హయంలో మొక్కలను నాటారు. ఎల్లారెడ్డి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా హరితహారంలో భాగంగా వీరి వీరిగా మొక్కలను నాటి సంరక్షించగా నేడు అవి వృక్షాలుగా మారాయి. కొందరు అధికారం నిర్లక్ష్యం ఇదే విధంగా ఉపాధి హామీ అధికారులు ప్రాణాలికలు సరిగ్గా లేకపోవడం ఇలా వారే నిర్లక్ష్యం వల్ల వీడనిచ్చే చెట్లు గొడ్డలి వెతుకు మిషన్ కూతకు భలై మొక్కలు పూర్తిగా నరికి వేయడం జరుగుతుంది. ఇదేనా ఉండగా ఉపాధి హామీ అధికారుల ప్రాణాలిక సరిగ్గా లేక వారి నిర్లక్ష్యం వల్ల విద్యుత్ తీగల కింద మొక్కలను నాటడం వలన మొక్కలు చెట్టుగా పెద్దగా అవ్వగా కొమ్మలు విద్యుత్ తీగలకు తగులుతూ అంతరయం ఏర్పడుతుండడం వలన పెరిగి పెద్దవై నీడను ఇస్తున్న చెట్లను విద్యుత్ అధికారులు పెరిగిన చెట్లను నరికి వేశారు. హరితహారం కింద మొక్కలను నాటింది వాస్తవమే... కానీ అధికారులు మాత్రం విద్యుత్ వైర్ల కింద మొక్కలను నాటారు. దీంతో స్థానికులు తీగల కింద మొక్క ఇదేం లెక్క అని ప్రశ్నించుకున్నారు. ఇన్నాళ్లు లక్షలు వెచ్చించి కొందరు అధికారుల నిర్లక్ష్యం రోడ్డుకు ఇరువైపులా సరైన కొలతలు పెట్టకుండా హిస్టరీగా హరితహారంలో భాగంగా పెంచిన చెట్లను గుడ్డలు వేటుకు గురై నేలరాలై పోతున్నాయి. అధికారులు లెక్కచేయకుండా మొక్కలు నాటారు. ప్రస్తుతం అవి వృక్షాలుగా మారి విద్యుత్ వైర్ల కింద ఉన్న చెట్లను విద్యుశాఖ అధికారులు నరికి వేస్తున్నారు. హరితహారం చెట్లను నరికి వేయడంపై వన ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గడ్డం చంద్ర శేఖర్ రెడ్డి





## కామారెడ్డి లో కాంగ్రెస్ సంబరాలు

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 10. తెలంగాణ పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గడ్డం చంద్ర శేఖర్ రెడ్డి నియామాకం అయిన సందర్బంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో సంబరాలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిజాంసాగర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు టపాసులు పేల్చి, స్వీట్స్ పంచుకుని సంబరాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానంకు, కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, తెలంగాణ ఇంచార్జి మీనాక్ష నటరాజన్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు పాత శివకృష్ణ మూర్తి, పంపరి శ్రీనివాస్, చాట్ల వంశీ కృష్ణ, సలీమ్, సాయిబాబ, మహేష్, రాంమోహన్, జూలూరి సుధాకర్, సుగుణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గ్యార సాయిలు, కాంగ్రెస్ నాయకులు, క్రైడా సభ్యులు, సూర్య బాయ్ యూత్, జీసీఆర్ యువసేన సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

# పీసీసీ ప్రధాన కార్యదర్శిగా గిరిజా షెట్కార్

బీర్కూర్ బాన్సువాడ ఆర్ సి జూన్ 10 (ప్రజా జ్యోతి ) తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఏ ఐ సి సి, నేషనల్ స్పోక్ పర్సన్ డాక్టర్,శ్రీ గిరిజా షెట్కార్ కు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఈ సందర్భంగా మాజీ టీపీసీసీ కార్యదర్శి అబ్దుల్ అహ్మద్ ఆమెను వారి నివాసంలో కలిసి శు భాకాంక్షలు తెలియచేసారు. ఈ సందర్భగా అబ్దుల్ అహ్మద్ మాట్లాడుతూ గిరిజా షెట్కార్ జాతీయ సామాజిక మాధ్యమాలలో, జాతీయ ప్రసార సాధనాలలో ప్రత్యర్థి పార్టీలపై వారి అసత్య ప్రచారాలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ముచ్చెమటలు పట్టిస్తూ.. రాహుల్ గాంధీ టీమ్ లో సభ్యులుగా ఉన్నారన్నారు. అయితే గిరిజా షెట్కార్ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్ కూతురని, వృత్తి పట్ల చిన్న పిల్లల డాక్టర్ గా ఎక్కువ సమయం తన తండ్రి సురేష్ కుమార్ షెట్కార్ అడుగు జాడల్లో నడుస్తూ చాలా మందికి తన వంతు ఆర్థిక, ఉచిత వైద్య సహాయం అందిస్తున్నారన్నారు. వారు పార్టీకి, సమాజానికి చేస్తున్నటువంటి సేవలను గుర్తించిన అధిష్టానం ఆమెను టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించిడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఏఐసీసీ, టీపీసీసీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియచేసారు.

